తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : దత్తం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
22 జులై 2025
సంపుటి : 2
సంచిక : 341
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



2లో

## 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

- సాధ్యం కాదని తెలిసీ బీసీ ఓట్ల రాజకీయం
- రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో ఎలా పెడతారు
- ఢిల్లీలో మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



## లోక్‌సభలో గొంతు నొక్కారు

2లో

- మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు
- ఏక పక్షంగా సమావేశాలు తీరు
- విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపణ



## భారీ వర్షాల నేపథ్యంలో

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

# అప్రమత్తంగా ఉండండి

- ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి
- అంటువ్యాధులు ప్రబలకుండా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి
- యూరియా కొరత లేకున్నా కొందరు అసత్య ప్రచారాలు
- 25 నుంచికొత్త రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు

హైదరాబాద్,(తరంగాలు)

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయ్యిందని.. ఇది తక్కువ వర్షపాతమని సీఎం పేర్కొన్నారు. అయితే గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 150 బృందాలను ఏర్పాటు- చేశామని ముఖ్య మంత్రి చెప్పుకొచ్చారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా

మిగతా 2లో

# ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

- మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకంలో 'జీరో ఫేర్ టిక్కెట్'
- మహిళలకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వివరాలతో టిక్కెట్ల జారీ
- రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు
- సొంతంగా విద్యుత్ ఉత్పత్తి-చార్జింగ్ స్టేషన్లతోనే స్వయంసమృద్ధి
- ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి(తరంగాలు)

ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు చేయనున్న ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంలో మహిళలకు 'జీరో ఫేరో టిక్కెట్' ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు, ఉచిత ప్రయాణంతో ఎంతమేర వారికి డబ్బులు ఆదా అయ్యాయి, 100 శాతం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వంటి వివరాలు ఆ టిక్కెట్‌లో పొందుపరచాలని చెప్పారు. జీరో ఫేర్ టిక్కెట్ ఇవ్వడం ద్వారా ఎంత లబ్దిపొందారనే విషయం రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులు అందరికీ సులభంగా తెలుస్తుందని ముఖ్యమత్రి అన్నారు.

మిగతా 2లో




## నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

- తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయి
- విదేశీ మీడియా
- తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు
- లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

వివరాలు 2లో

## ఆదివాసీల ఆందోళనతో

# దిగొచ్చిన ప్రభుత్వం

- జివో 49ని నిలిపివేస్తూ సిఎం రేవంత్ నిర్ణయం
- సిఎంను కలసిన మంత్రి సీతక్క తదితరులు

హైదరాబాద్,(తరంగాలు)

ఆదిలాబాద్ జిల్లాలో కుమురం భీం కన్జర్వేషన్ కారిడార్ కోసం ఇచ్చిన జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఆదివాసీల అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో జీవో 49 నిలిపివేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తడోబా -టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వ్‌లను కలుపుతూ మధ్యలో ఉన్న ప్రాంతంలో కుమురంభీం కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు- చేస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49 విడుదల చేసింది.



ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్

మిగతా 2లో


## ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలి

- ట్రంపం వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలి
- రాజ్యసభలో విపక్షనేత ఖర్గే డిమాండ్

మిగతా 2లో



## అధికారంలో ఉన్నా.. లేకున్నా టిడిపి ప్రజలపక్షం



- ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం మాది
- ఇంటింటికి తెలుగుదేశంలో మంత్రి అచ్చన్నాయుడు

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper


# ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలి

న్యూఢిల్లీ,జూలై21 వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఇటీవలి భారత్-పాకిస్తాన్ సంఘర్షణ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన శాంతి ఒప్పందం వాదనలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏప్రిల్ 22న జరిగిన పెహల్గామ్ దాడి గురించి మాట్లాడుతూ, ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడి జరిగి నెలలు గడిచినా, ఆ ఉగ్రవాదులను ఇప్పటి వరకు పట్టుకోలేదు, వారి గురించి సమాచారం కూడా లేదన్నారు. మా పార్టీ మాత్రమే కాదు, అన్ని పార్టీలు దేశాన్ని బలోపేతం చేయడానికి, సైన్యానికి ధైర్యం నింపడానికి మద్దతు ఇస్తున్నట్లు- తెలిపారు. కానీ, ఇప్పుడు అసలు పెహల్గామ్ దాడి జరిగిన దాని గురించి స్పష్టమైన సమాచారం కావాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఇం-టె-లిజెన్స్ విషయంలో లోపం జరిగిందని లెఫ్టినెంట్ గవర్నర్ చెప్పారు. ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రభుత్వం ప్రపంచానికి, భారత ప్రజలకు చెప్పింది. కానీ, ఆ తర్వాత ఏమైంది, ఏం జరిగిందో సమాచారం ఇవ్వాలని ఖర్గే కోరారు.

# నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

న్యూఢిల్లీ,జూలై21 లోక్‌సభలో ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో.. అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదంపై దర్యాప్తు అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ దర్యాప్తును ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బోర్డ్ నిర్వహిస్తోందన్నారు. ప్రమాదం ఎలా, ఎందుకు జరిగిందనే దానిపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని మంత్రి అన్నారు. మొదటి దశ దర్యాప్తు ఇప్పటికే పూర్తయింది. ఈ దశలో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. విమానంలోని బ్లాక్ బాక్స్‌కు కొంత నష్టం జరిగినట్లు- తెలిసింది. సాధారణంగా, బ్లాక్ బాక్స్‌కు నష్టం జరిగినప్పుడు దానిని విశ్లేషణ కోసం తయారీదారుకు పంపడం ఆనవాయితీ. అయితే, ఈ సారి భారతదేశంలోనే మొదటిసారిగా బ్లాక్ బాక్స్ డీకోడింగ్ పక్రియ విజయవంతంగా జరిగిందని మంత్రి రామ్ మోహన్ నాయుడు వెల్లడించారు.

# అధికారంలో ఉన్నా. లేకున్నా టిడిపి ప్రజలపక్షం



విశాఖపట్నం,జూలై21 తెలుగుదేశం అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల పక్షాన పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. టీడీపీ అధికారంలో ఉంటే ప్రజల కోసం పని చేస్తామని.. ప్రతిపక్షంలో ఉంటే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి పోరాడుతామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దుర్మార్గుడైన జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించి కూటమి ప్రభుత్వానికి ప్రజలు విజయం అందించారని తెలిపారు. 2019లో 151 సీట్లు గెలవడంతో జగన్ ప్రభుత్వానికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకో అని వార్నింగ్ ఇచ్చారు. సోమవారం పెందుర్తి మండలం గుర్రంపాలెం గ్రామంలో పెందుర్తి ఇన్‌చార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం, సుపరిపాలనలో ముందడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అచ్చెన్నాయుడు హాజరయ్యారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలన ఎలా ఉంది..?, సంక్షేమ పథకాలు సరిగ్గా అందుతున్నాయా లేదా..? అని మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం 'సుపరిపాలనలో ముందడుగు' అని ఉద్ఘాటించారు. 2019 తర్వాత తెలుగుదేశం చాలా ఇబ్బందులకు గురైందని చెప్పుకొచ్చారు

# ఆదివాసీల ఆందోళనతో దిగొచ్చిన ప్రభుత్వం

(మొదటి పేజి (తరువాయి)

రేంజ్‌లలో లక్షా 49 వేల హెక్టార్లను టైగర్ రిజర్వులోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే, జీవో 49ను రద్దు చేయాలని ఆదివాసీ ప్రజలతో పాటు- మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు కోరారు. మంత్రి సీతక్క, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వివిధ అంశాలు చర్చించి.. జీవో 49 అమలును నిలిపివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జీవో 49ను నిలిపివేస్తూ ప్రభుత్వం సోమవారం మెమో జారీ చేసింది. మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు, నేతలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.
ఇదిలావుంటే జీవోకు నిరసనగా జిల్లా బంద్‌ను కూడా నిర్వహించారు. పెద్ద ఎత్తున నిరసనలు రావడంతో సిఎం కూడా సానుకూలంగా స్పందించారు.

# విజయోత్సవ వేళ పార్లమెంట్ సమావేశాలు



వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ఆయన మాట్లాడారు. పార్లమెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆయన పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. వర్షాకాలం సమావేశాలకు మీ అందరికీ స్వాగతం అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సమావేశం దేశానికి గర్వకారణమైన విజయోత్సవంగా ఆయన అభివర్ణించారు. మోదీ తన ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న హింసాత్మక ఘటనల గురించి మాట్లాడారు. ప్రధాని మోదీ భారత సైనిక శక్తి గురించి మాట్లాడుతూ, దేశం సైనిక రంగంలో గొప్ప పురోగతి సాధిస్తోందని తెలిపారు. సైనిక రంగంలో పరిశోధన, తయారీ, మేక్ ఇన్ ఇండియా ఆయుధాల ఉత్పత్తి బలపడుతోందన్నారు. ఇది యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం 100 శాతం లక్ష్యాలను సాధించిందని, కేవలం 22 నిమిషాల్లోనే శత్రువుల ఇళ్లలోకి వెళ్లి వారి స్థావరాలను నాశనం చేసిందని పేర్కొన్నారు. ఈ విజయం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాల గురించి మోదీ మాట్లాడారు. ఈ రంగంలో దేశం కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోందని, అంతరిక్ష రంగంలో భారత్ కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత త్రివర్ణ పతాకం ఎగిరిన సందర్భాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ క్షణం దేశ ప్రజలందరికీ గర్వకారణమని,
పార్లమెంట్ లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఒకే సమయంలో ఈ విజయాన్ని కొనియాడాయని మోదీ అన్నారు. ఈ విజయాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో వాతావరణం చాలా బాగా అభివృద్ధి చెందుతోందన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధిని కూడా ప్రస్తావించారు. ఈ ఏడాది వర్షాకాలం వ్యవసాయానికి అనుకూలంగా ఉందని, నీటి నిల్వలు గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు- పెరిగాయని తెలిపారు. ఇది రైతుల ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటు-ందని ఆయన చెప్పారు. ఈ అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వర్షాకాల సమావేశాన్ని ప్రధాని మోదీ జాతీయ గర్వంతో నిండిన విజయోత్సవ సమావేశంగా అభివర్ణించారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆకాక్షించారు. కచ్చితమైన లక్ష్యంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. ఈ ఆపరేషన్‌తో మేడిన్ ఇండియా సైనిక సామర్థ్యం, గొప్పతనం ఏంటో ప్రపంచం చూసింది. ఈ మధ్య కాలంలో నేను ఎవరిని కలిసినా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడు తున్నారు.

# ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

(మొదటి పేజి (తరువాయి)




ఇందుకు సంబంధించి సాఫ్ట్‌వేర్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సోమవారం సచివాలయంలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఏ ఏ రాష్ట్రాలకు ఆర్థికంగా ఎంత భారం పడింది, మన రాష్ట్రంలో ఎంత వ్యయం కానుందనే అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. ఎట్టిపరిస్థితుల్లో పథకాన్ని ఆగస్ట్ 15 నుంచి సమర్ధవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.

ఆర్టీసీని లాభాల బాట పట్టించండి :

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం త్వరలో అమలు చేస్తున్నందున ఆర్టీసీకి భారం కాకుండా ఇతర ఆదాయ మార్గాలు పెంపొందించుకోవడం, నిర్వహణా వ్యయం తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభాల బాట పట్టించాలని ముఖ్యమంత్రి సూచించారు. లాభాల ఆర్జనకు ఎలాంటి మార్గాలున్నాయి, ఎటువంటి విధానాలు తీసుకురావాలి అనే దానిపై ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్నవాటిని ఎలక్ట్రికల్ బస్సులుగా మారిస్తే నిర్వహణా వ్యయం తగ్గుతుందని, అలాగే ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపైనా అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు.

# 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

న్యూఢిల్లీ,జూలై21 బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా.. ఓటు- బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు. భాజపా, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా?ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం. దానికి సుప్రీంకోర్టు అనుమతించదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదని రామచంద్రరావు ప్రశ్నించారు.

పార్టీని ఎలా నడిపించాలనే విషయంపై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చానని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. 46 సార్లు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దక్కలేదన్నారు. కానీ ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రులందరూ ఎప్పుడు అడిగితే అప్పుడు రేవంత్ రెడ్డికి సమయం ఇచ్చారని, మీ పార్టీ ముఖ్యమంత్రికి మీరే ఎందుకు సమయం ఇవ్వడం లేదు చెప్పాలన్నారు రామచందర్ రావు. మతపరమైన రిజర్వేషన్లను మేము వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం కేంద్రం బాధ్యత అని అని అంటున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ తీసుకువచ్చారన్నారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టే అంశాలు కూడా న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, 2006లో అయ్యర్ కోహ్లీ కేసులో .. సుప్రీంకోర్టు మరోసారి కేశవనంద భారతి కేసు తీర్పు ను దగ్గర మరోసారి పునరుద్ఘాటించిం దన్నారు. తెలంగాణ బీసీలను తప్పుదోవ పట్టించేందుకు ముఖ్యమంత్రి ఆర్డినెన్స్ తెచ్చారని, న్యాయపర మైన చిక్కులు తెలిసి ...బీసీలను మోసం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు.

బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు మద్దతు ఇచ్చాం.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎన్నికలు జరగకుండా ఉండేందుకు జరిగే ఎత్తుగడే ఈ మోసమని ఆయన ఆరోపించారు. తమిళనాడు తీర్పు నేపథ్యంలో ...తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టే పరిస్థితి లేదని, పార్టీ క్రమశిక్షణ దాటితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు రామచందర్‌రావు

. నాయకులందరూ పార్టీ విధానాలకు లోబడే పని చేయాలని, ఈ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రాజగోపాల్ రెడ్డి మధ్య సమస్యలు.. బీఆర్ఎస్ లో కవితకు పార్టీకి మధ్య గొడవలు ఉన్నాయన్నారు. ప్రతి పార్టీలోనూ గొడవలు ఉన్నాయి వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటామన్నారు.

# లోక్‌సభలో గొంతు నొక్కారు

న్యూఢిల్లీ,జూలై21: లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న తనకు లోక్‌సభ సమావేశాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల్లో అధికార పక్షం సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రక్షణ మంత్రి, ప్రభుత్వం లోని ఇతర మంత్రులకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి.. తనకు మాత్రం అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా లోక్‌సభలో మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ.. వారు ఈ విధంగా చేయడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. లోక్‌సభలో చర్చలు మొదలవగానే ప్రధాని మోదీ అక్కడినుంచి వెళ్లిపోయారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విషయాల్లో తమకు అనుకూలంగా ఉండే కొత్త విధానాలను సృష్టించుకుంటోందని దుయ్యబట్టారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయిన అనంతరం ఆపరేషన్ సిందూర్'తో పాటు- పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభ లో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష ఎంపీలు నిరసనను విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ వారు వినిపించుకోకపోవడంతో సభను కొంతసేపు వాయిదా వేశారు. రాజ్యసభలో చర్చలు కొనసాగాయి.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి



కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే బృందాలను పంపిస్తున్నామని చెప్పారు. పోలీస్ కమిషనరేట్లల్లోని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటు- కారణంగా జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని వారికి వివరించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం సైతం అప్రమత్తంగా ఉండాలని హుకుం జారీ చేశారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రతీరోజు జిల్లా కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందించాలని సీఎస్ రామకృష్ణారావును ఈ సందర్భంగా సిఎం ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని.. సాగునీటికి సంబంది ంచి వాటర్ మేనేజ్‌మెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డిగ అభిప్రాయపడ్డారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేయడం ద్వారా దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. ఎరువుల కొరత ఉన్నట్లు- కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై నాగరాజు



పాలేరు ఆర్సీ, 21జులై (తరంగాలు)ఆకాలంగా కురుస్తున్న వర్షాల పట్ల కూసుమంచి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఎస్సై నాగరాజు అన్నారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం.. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపారు.కావున మండలంలోని లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే వారితోపాటు,చెరువులు, కుంటలకు సమీపంలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగరాజు కోరారు.ఈ సమయంలో ఎవరుకుడా చేపలకు వేటకు వెళ్లకూడదని,ఇనుప విద్యుత్ స్తంభాలు తాకరాదని,గృహం విద్యుత్ వినియోగంలో జాగ్రత్తల అవసరమని సూచించారు.ఎక్కడైనా వాగులు, కాలువలు పొంగి పొర్లిన,ఏవైనా ప్రమాదాలు సంభవించిన పోలీస్ సిబ్బందికి తెలపాలని కోరారు.

## బి ఆర్ ఎస్ యూత్ కమిటీ ఎన్నిక



నర్సంపేట రూరల్ జూలై 22 తరంగాలు: బీ ఆర్ ఎస్ నర్సంపేట రూరల్ మండల నూతన యూత్ కమిటీని సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల యూత్ అధ్యక్షుడిగా గన్న రాజేష్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా మంచిక హరీష్ పెండ్యాల స్వామి ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్ అధికార ప్రతినిధులుగా శ్రీశైలం ధారావత్ మహేందర్ ఉపాధ్యక్షులుగా భాషబోయిన ప్రవీణ్ కర్డురి హరీష్ కొంగర మురళి అల్లేరాజు గజ్జి రాము సహాయ కార్యదర్శిలుగా జినుకల అఖిల్ పుట్ట అఖిల్ భయ్యా నవీన్ చెరిపెల్లి రాజు కోశాధికారి అజ్మీర నరేష్ కార్యవర్గ సభ్యులుగా చిలుక నరేందర్ ధారావత్ రాజు అక్షయ్ కుమార్ మోట%శీ% హరీష్ పవన్ కుమార్ లు ఎన్నికైనట్లు సత్యనారాయణ తెలిపారు మండలంలో పార్టీని బలోపేతం చేయడానికి యూత్ కమిటీ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహారాములు క్లస్టర్ ఇంచార్జి మోటూరి రవి సీనియర్ నాయకులు బొల్లం బక్కయ్య గడ్డం రాజు బగ్గి రాజు కిసన్ బానోతు రవి చిప్ప ప్రశాంత్ సమ్మెట రంగయ్య తో పాటు అధికారులు ఉన్నారు.

## శక్తి వంచన లేకుండా పని చేయాలి

ఈర్ల నరసింహారాములు



నర్సంపేట రూరల్ జూలై 22 తరంగాలు: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట మండలంలో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పనిచేసే మండలంలో గులాబీ జెండా ఎగురవేయాలని బి.ఆర్.ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు అన్నారు. సోమవారం మండలంలోని ఇటికాలపెల్లి ఎంపిటిసి పరిధిలోగల ఏనుగల్ తండా కొండ సముద్రం తండా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాములు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 మోసపూరిత వాగ్దానాలను నమ్మి ప్రజలు మోసపోయారని ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత స్పష్టంగా కనబడుతుంది అన్నారు మార్పు మార్పు అని నమ్మిన ప్రజలు యూరియా బస్తాల కోసం రోడ్లపై బారులు తీరడం చెప్పులు లైన్లో పెట్టడం ఇలాంటి దృశ్యాలు కేసీఆర్ హయాంలో చూడలేదని అన్నారు ప్రస్తుత ఎమ్మెల్యే మాధవరెడ్డి నిధులు తీసుకురావడంలో విఫలంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన వందల కోట్ల పనులకు కొబ్బరికాయలు కొట్టడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా నర్సంపేట ఎమ్మెల్యేగా ఉన్న మాధవరెడ్డి మండలానికి కనీసం కోటి రూపాయల నిధులు కూడా తేలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నర్సంపేట మండలంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జీలు తాళ్ల పెల్లి రాంప్రసాద్ భూక్య వీరన్న జాటో రవి మాజీ సర్పంచ్ బానోతు రవి బానోతు జై కిసాన్ బాపూరావు బోడ కిరణ్ ధారావత్ వీరన్న బానోతు రవి కిషన్ బోడబద్రు తోపాటు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ చైతన్య పోరాటానికి మండల అధ్యక్షులు సన్నద్ధంగా ఉండాలి

బిజెపి రాష్ట్ర నాయకులు ఓ. శ్రీనివాస్ రెడ్డి





వరంగల్ ప్రతినిధి, జులై21,తరంగాలు: భారతీయ జనతా పార్టీ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల సంస్థాగత నిర్మాణంలో భాగంగా బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 30, 31న రెండు రోజుల పాటు నిర్వహించనున్న జిల్లా, మండల అధ్యక్షుల ప్రశిక్షణ్ తరగతుల శిబిరం ఏర్పాటుకై బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రశిక్షణ్ కమిటీ కన్వీనర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, బి. శేఖర్, క్రాంతికిరణ్ హాజరయ్యారు.అనంతరం మండల అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామస్థాయి బూత్ లలో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ మండల కేంద్రంగా రాజకీయ చైతన్య పోరాటానికి మండల అధ్యక్షులు సన్నద్ధంగా ఉండాలి. ప్రియతమ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద, మధ్యతరగతి ప్రజలకు చేరే వేసే విధంగా కృషి చేయాలని అన్నారు. కార్యకర్తలు రాబోయే జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థుల విజయం సాధించే దిశగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించి, ప్రశిక్షణ తరగతుల గురించి బిజెపి నాయకులకు, కార్యకర్తలకు పలు విభాగాల అంశాలపై జిల్లా, రాష్ట్ర నాయకులతో కలిసి సైద్ధాంతిక,సాధికారత మరియు సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడానికి చేపట్టవలసిన తదుపరి ప్రణాళిక పై దిశానిర్దేశం చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, బిజెపి నాయకులు జలగం రంజిత్ రావు, బండి సాంబయ్య యాదవ్, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, బైరి మురళీకృష్ణ, గోగికార్ అనిల్ కుమార్ మరియు జిల్లా, మండల పదాధి కారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలి





నర్సంపేట జూలై 22 తరంగాలు : విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈనెల 23వ తేదీన తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ పిలుపునిచ్చారు. సోమవారం నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో సందీప్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పి బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి మాట మార్చారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 16 నెలలు దాటినా ఇప్పటివరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగా కనీసం విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక సమీక్షా సమావేశాన్ని కూడా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఇది సరికాదని అన్నారు ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ విచ్చలవిడిగా ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందన్నారు ప్రజా పాలన అని మాటల్లో చెబుతూ ఆచరణలో ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందన్నారు ఇచ్చిన 6 గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారని ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరోవైపు ఖజానా ఖాళీగా ఉందని మాట్లాడుతున్న తీరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తికావస్తున్నా ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికీ మౌలిక సదుపాయాలు పాఠ్య పుస్తకాలు దుస్తులు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు మరోవైపు ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకు వస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాలను పీల్చి పిప్పి చేస్తున్నారని అన్నారు కనీసం నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గుర్తింపు లేకుండా రాష్ట్రంలో అనేక ప్రైవేటు విద్యాసంస్థలు నడుస్తున్నాయని వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం అన్నారు తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇతర బకాయిలు, విద్యారంగంలో ఉన్న అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటేష్ అరుణ్ రమేష్ రవి విట్టల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు


## కలకొండ గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన చింతపల్లి వెంకటయ్య



జూలై 21 తరంగాలు ప్రతినిధి మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఈరోజు తమ గ్రామ అభివృద్ధి కోసం కల్వకుర్తి ఎమ్మెల్యేకసిరెడ్డినారా యణరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కలకొండ సమాజ సేవకుడు కలకొండ గ్రామ ఆపద్భాంధవుడు చింతపల్లి వెంకటయ్య గౌడ్.గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సంగతి మనకు తెలిసిందే తన సొంత నిధులతో ఊర్లో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నాడు. కలకొండ గ్రామంలో ఉన్న ఆలయాలను తన సొంత డబ్బులతో కట్టించిదేవతలనుప్రతిష్టించారు.కలకొండ గ్రామంలో నిఘా వ్యవస్థ సరిగ్గా ఉండాలని సి.సి. కెమెరాల ఏర్పాటు చేశారు.ఊర్లో ఉన్న పాఠశాలలకు మౌలిక సదుపాయాలుకల్పించారు. ఎవరైనా అకారణంగా మరణిస్తే తన వంతుగా 5000 రూపాయల సహాయాన్ని ఆ కుటుంబానికిఅందించారు.ఊరికి అన్ని తానై ఊరికి అండగా నిలిచిన వ్యక్తి కలకొండ చింతపల్లి వెంకటయ్య గౌడ్. గ్రామ ప్రజల కోరిక మేరకు ఈ రోజు మాడుగుల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని కలకొండ గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో ఉండి ఇంకా గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఈ రోజు కల్వకుర్తి శాసన సభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూరెలు, సుమన్ గౌడ్,మల్లేష్ గౌడ్,నాయిని,నగేష్ మాజీ వార్డ్ మెంబర్.బుచమయ్య, నరసింహ, డొంకి సాయిలు, నాయిని సత్యనారాయణ, నకరికంటే యాదయ్య, రంజి, లక్ష్మణ్, చంద్రు, బూరెల శేఖర్, మేకల సైదులు,బూరెల చిన్న నరసింహ,రహీం,పల్లె సైదులు, మల్లేష్, పులి ఎల్లయ్య, యాదయ్య, జంగయ్య, చంద్రయ్య, నగిల్ల కొండలు, డోంకి సైదులు, తదితరులు ఉన్నారు

## ఏరులైపాడుతున్న మిషన్ భగీరథ నీళ్లు పట్టించుకోని అధికారులు





కల్వకుర్తి.జులై 21. తరంగాలు ప్రతినిధి.
కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ రోడ్లో గల సికేఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు పట్టించుకోని అధికారులు మిషన్ భగీరథ నీళ్లు లీకై ఏరులై పారుతున్న మిషన్ భగీరథకు చెందిన అధికారులు పట్టించుకునే నాధుడు కరువయ్యారు. మిషన్ భగీరథలో పనిచేసే వ్యక్తులు చాలావరకు డ్యూటీలు సరిగ్గా చేయరని వద్దు నా పొద్దున ఓ రామ చిలక అనే విధంగా వచ్చి పోతుంటారని వారి నిర్లక్ష్యం కారణంగానే హైదరాబాదు రోడ్డులోని పార్క్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పగిలి మంచినీళ్లు ఉబికి వస్తూ రోడ్డు పైకి ఏరులై పారుతుంది.నీరు వృధాగాపోతున్నపట్టించుకోకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యంగామిషన్ భగీరథ నీళ్లను వృధాగా వదిలేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని.మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి నీటి లీకేజీని అరికట్టి మంచినీటి వృదాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## టాస్క్- 16 వ రీజినల్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టాస్క్సి. ఓ. ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.



జయశంకర్ భూపాలపల్లిలోని భాస్కర్ గడ్డ వద్ద టాస్క్(తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఐటిఈ%ఐ% సి.మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబురెవెన్యూ,గృహ నిర్మాణ% ఐ%సమాచార శాఖా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.స్థానిక గౌరవ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ రావు తో పాటు
కార్యక్రమంలో పాల్గొన్నటాస్క్ సి. ఓ. ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఈ సందర్భంగా సుంకిరెడ్డి.టాస్క్ రీజినల్ సెంటర్ గురించి వివరిస్తూనేటి యువతకు నైపుణ్య శిక్షణ చాలా అవసరం, ఉద్యోగాలువస్తున్నాన ైపుణ్యంలేకఉద్యోగంలోనిలబడలేకపోతున్నారని,ముఖ్యంగాసామాన్యకుటుంబాల యువతకుఇదిఒకసువర్ణావకాశమని,ఈరోజుల్లో ప్రతి విద్యార్థికి వైపున్య శిక్షణ చాలా అవసరం,ఈ కేంద్రం ద్వారా యువతకు ఐటీ. రిటైల్, ఫార్మసీ, హెల్త్కేర్, ఫినాన్షియల్ సర్వీసెస్ వంటి చాలా రంగాల్లో శిక్షణ లభిస్తుందని,మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా శిక్షణఇవ్వడం,ఇండస్ట్రీతో ఒప్పందాల ద్వారా ప్లేస్మెంట్ అవకాశాలు కల్పించి, రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచేందుకు టాస్క్ కృషి చేస్తుందని తెలియజేశ ారు.ఈకార్యక్రమంలోటాస్క్-సి.ఓ.ఓ శ్రీకాంత్ సిన్హా తో పాటు రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి, మరియు టాస్క్ ప్రతినిధుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై జగదీశ్



పాలేరు ఆర్సీ, 21జులై (తరంగాలు)ఆకాల ంగా కురుస్తున్న వర్షాలపట్ల తిరుమలాయపాలెం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఎస్సై కూచిపుడి జగదీశ్ అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం.. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపారు.కావున మండలంలోని లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే వారితోపాటు,చెరువులు, కుంటలకు సమీపంలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జగదీశ్ కోరారు.
ఈ సమయంలో ఎవరుకుడా చేపలకు వేటకు వెళ్లకూడదని,ఇనుప విద్యుత్ స్తంభాలు తాకరాదని,గృహం విద్యుత్ వినియోగంలో జాగ్రత్తల అవసరమని సూచించారు.ఎక్కడైనా వాగులు, కాలువలు పొంగి పొర్లిన,ఏవైనా ప్రమాదాలు సంభవించిన వెంటనే సెల్: 87126 59136-8712659137 నెంబర్ల ద్వారా సమాచారం తెలపాలని కోరారు.

## వృద్ధాప్య,వితంతు, వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేసి ఆదుకోవాలి

### ఎంసిపిఐ(యు) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్




మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, జులై. 21, (తరంగాలు) సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో ఒకటైన చేయూత పథకంలో భాగంగా కొత్త పెన్షన్లు వృద్ధాప్య వితంతు దివ్యాంగుల కు పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంసిపిఐ(యు )పార్టీ ఏఐసీటియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది.అనంతరం దీక్షా శిబిరంలో కంచ వెంకన్న ఎంసిపిఐ (యు )జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పాలనలో నేటి కాంగ్రెస్ రెండు సంవత్సరాల కాలంలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పెన్షన్లు మంజూరు కాక మీసేవ సెంటర్లో వేలాది మంది దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నారని నేటికీ పింఛన్లు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి కొత్త పెన్షన్లు మంజూరు చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో లబ్ధిదారుల పక్షాన జిల్లా వ్యాప్తంగా ప్రజా ఆందోళనలు నిర్మించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ (యు )జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, బోడ వీరన్న, నేరడ వీరస్వామి, నారా బోయిన రాజు ,నాగేంద్ర, బుచ్చమ్మ,పందులఎల్లమ్మ ,వల్లందాస్ పుష్ప, వి ఊర్మిళ ,కె పద్మ, వి భాగ్యలక్ష్మి, ఎస్ పూలమ్మ ,జి భూలక్ష్మి, బి అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్లతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

మహబూబాబాద్, ప్రతినిధి, జులై.21, ( తరంగాలు) తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, దనసరి అనసూయ సీతక్క, వివేక్ వెంకటస్వామి,వాకాటి శ్రీహరి,సిఎంసలహాదారువేంనరేందర్ రెడ్డి,ఉన్నతాధికారులు,వివిధజిల్లాల కలెక్టర్లు హాజరైన ఈ సమీక్ష సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో హాజరయ్యారు.వర్షాలు,వానాకాలం పంటల సాగు, యూరియా, ఎరువులు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తత, రేషన్ కార్డుల పంపిణీ పురోగతి



అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా నుండి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఏఓ శ్రీనివాస రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఎహెచ్ఓ మరియన్న, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పోరాట ఫలితమే కొత్త ట్రాన్స్ఫారం మంజూరు .

### విద్యుత్ జిల్లా ఎస్సీ. ఈ కి ధన్యవాదములు.

.
పాలేరు ఆర్సీ ,21 జులై (తరంగాలు ). వర్షాకాలం ప్రారంభం అవగానే రైతులు పడే ఇబ్బందులు ఆ దేవుడికే తెలియాలి . సీతారామ ప్రాజెక్టు కాంట్రాక్టర్లు అక్కడ ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ ని తీసుకెళ్లడం వల్ల రైతులు వరి నారులు పోయటం. ఇబ్బందిగా ఏర్పడ్డ పరిస్థితులను అర్థం చేసుకొని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో 30 జూన్ 2025న తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయం జరిగిన ప్రజావాణిలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వినతిపత్రం ఇచ్చిన కూడా అక్కడ ఉన్నటువంటి విద్యుత్ అధికారులు పట్టించుకోవడం మూలాన ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ. కి వినతిపత్రం ఇచ్చిన వెంటనే కేశపురం రైతుల బాధలను అర్థం చేసుకొని రెండు ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేయటం కేశపురం రైతుల సంతోషానికి అంతులేకుండా పోయిందని. కేశపురం రైతులు జిల్లా ఎస్సీ . ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందుబాటులో వేయకపోతే పంటపొలాలు వేసే పరిస్థితి లేదని సిపిఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేసి వినతి పత్రాలు ఇవ్వడం వల్ల కేశపురం గ్రామానికి ట్రాన్స్ఫార్మర్లు వచ్చాయని సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, మండల వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకన్న, అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కేశపురం గ్రామ రైతుల తరఫున అభినందన తెలియజేశారు.

రైతుల పక్షాన పరోక్షంగా సపోర్టు చేసి అధికారులకు తెలియజేసే విధంగా చేసిన పత్రిక విలేకరులకు. ఎలక్ట్రాన్ మీడియా విలేకరులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న మండలం వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకన్న, ఏటికూరి వెంకటేశ్వర్లు,దొడ్డ వీరభద్రం, దొడ్డ శ్రీను, దొడ్డ రామయ్య,కన్నెబోయిన రామయ్య, కన్నెబోయిన వెంకట్ నారాయణ, మండల మరియమ్మ, కన్నెబోయిన ఉప్పలమ్మ, తదితరులు.

## ఒక్క కెమెరా 100 మందితో సమానం

### డీఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి.



కల్వకుర్తి.జులై 21 తరంగాలు ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో సీసీ కెమెరాల ఓపెనింగ్ కు ముఖ్య అతిథులుగా డి.ఎస్.పి సాయిరెడ్డి వెంకటరెడ్డి, సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, పాల్గొన్నారు,ఈ సందర్భంగా డి.ఎస్.పి సాయిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, నూతనంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసినందుకు కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు, అదే విధంగా పట్టణంలోని ప్రతి ఒక్కరు కూడా ఈ కాలనీవాసులను చూసి నేర్చుకోవాలన్నారు, అంతే కాకుండా దొంగతనాల నివారణలో కెమెరాలు ముఖ్య పాత్ర వహిస్తాయి,కెమెరాలు అనేవి వంద మందితో సమానం 24 గంటలు కాలనీవాసులు సురక్షితంగా ఉండేలా చూస్తాయి, కెమెరాల ద్వారా 98% దొంగతనాలు జరగకుండా ప్రమాదాలు జరుగుతే అట్టి ప్రమాదం ఏ విధంగా జరిగిందో కెమెరాలు ద్వారా తెలుసుకో వచ్చు పోలీస్ యంత్రంగానికి ఇవి ముఖ్య పాత్ర వహిస్తాయని. కల్వకుర్తి డి.ఎస్.పి సాయిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి,పోలీస్ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బిజెపిలో చేరిక

### కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాణా ప్రతాప్



నర్సంపేట జూలై 22 తరంగాలు: నల్లబెల్లి మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. మండలంలో రంగాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముల్క రాజేష్ తో పాటు మరో 45 కుటుంబాలు కాంగ్రెస్ ను వీడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు గ్రామంలో బిజెపి శ్రేణులు ర్యాలీ తీసి జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో రాణా మాట్లాడాడు. ఈరోజు పల్లెలు పరిశుభ్రంగా ఉండడానికి కేంద్ర ప్రభుత్వాన్ని వదిలే కారణమని రేషన్ బియ్యం రైతులకు అతి తక్కువ ధరకు యూరియా బస్తాలు దొరకడంలోనైనా రైతుల పెట్టుబడికి డబ్బులు ఇవ్వడంలో గ్రామాలలో స్మశాన వాటికలు పల్లె ప్రకృతి వనాలు డంపింగ్ యార్డులు సిసి రోడ్ల నిర్మాణం వీధిలైట్ల ఏర్పాటు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా అనేక రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులను కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయనే విషయం ప్రజలకు వివరించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో అధిక స్థానాలు యువకులకే కేటాయించనున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తాచాటి యువకులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని రాణా ప్రతాప్ భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ నాయకులు యాకూబ్ పాషా తిరుపతి కిషన్ రాజయ్య మల్లయ్య రాజు ప్రశాంత్ రెడ్డి రాజు రాములు అశోక్ శంకరయ్య రఘుపతి మొగిలి రాజేష్ అనిల్ రామ్మూర్తి తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి సీనియర్ నాయకులు వల్లే పర్వతాలు మండల ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు మండల కమిటీ సభ్యులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధేన రమేష్



చెన్నారావుపేట జులై 21 (తరంగాలు) చెన్నారావు పేట మండలంలోని పలు గ్రామాలలోకాంగ్రెస్ కార్యకర్తల బాధిత కుటుంబాలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధేన రమేష్ పరామర్శించారు. చెన్నారావుపేట మండలం బొజేరువు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన అబ్రపురి నారాయణ పార్ధీవదేహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధేన రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు రమేష్ ని పరామర్శించారు. ఉప్పరపల్లి గ్రామం జీడిగడ్డ తండా గ్రామానికి చెందిన గూగులోత్ లచ్చిరామ్ కొడుకు లోకేష్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరంవారికుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ వీరారెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మందయాకయ్యగౌడ్. ఉపాధ్యక్షుడు. భూక్య భాస్కర్. మండల ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటిసి ఆవుల రాములు. మండల ఉపాధ్యక్షులు మాజీ ఎంపీటీసీ ఈర్యా నాయక్. మల్లారెడ్డి. మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్ .నాయకులు బుల్గారి నరేందర్. అందే వెంకటేశ్వర్లు. సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు బొంత శ్రీను. ఆయా గ్రామాల అధ్యక్షులు రాధారపు. బిక్షపతి. బొంద్యాలు. కంచ ప్రభాకర్. కనకమల్లు. మాజీ ఉప సర్పంచ్ లు కాసాని రమేష్. కుసుమ సతీష్ . ప్రభాకర్. శ్రీను. సాంబరాజు. రమేష్ .అశోక్. యువజన కాంగ్రెస్ నాయకుడు శోభన్ వెంకట్. కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందంతోనే తెలంగాణకు అన్యాయం



నర్సంపేట జూలై 22 తరంగాలు: గోదావరి నదిపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్టు రేవంత్ రెడ్డి చంద్రబాబుల చీకటి ఒప్పందంలో భాగమేనని బీ ఆర్ ఎస్ వి నియోజకవర్గ కన్వీనర్ సదిరం వినయ్ మరియు పట్టణ అధ్యక్షుడు హేమంత్ అన్నారు. బి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ పిలుపుమేరకు ఆ సంఘము రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర సూచనతో నర్సంపేట పట్టణంలోని ఎస్సీ కళాశాల బాయ్స్ హాస్టల్లో తెలంగాణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న బనకచర్ల ప్రాజెక్టు సంబంధించిన విషయాలను విద్యార్థులకు వివరించారు బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ రైతులకు తీవ్ర అన్యాయం జరగనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్నేష్ రామకృష్ణ విష్ణు వంశీ హర్ష సాయి సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు


## అరుణాచలం కు బస్సులు ప్రారంభించిన డిపో మేనేజర్

నర్సంపేట జూలై 22 తరంగాలు : నర్సంపేట ఆర్టీసీ డిపో నుండి అరుణాచలం కు సూపర్ లగ్జరీ బస్సులను నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన



లక్ష్మి సోమవారం ప్రారంభించారు. రెండు సూపర్ లగ్జరీ బస్సులు నర్సంపేట డిపో నుండి ప్రారంభమై కాణిపాకం వెల్లూరు గోల్డెన్ టెంపుల్ అరుణాచల గిరిప్రదక్షిణ కాంచీపురం తంజావూరు నుండి విజయవాడ ద్వారా నర్సంపేటకి ఐదు రోజుల టూర్ ప్యాకేజీకి రెండు సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించినట్లు ప్రసూన లక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సంపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో అరుణాచలం క్షేత్రానికి రెండు సూపర్ లగ్జరీ బస్సులను బుకింగ్ చేసుకోవడం చాలా సంతోషకరమని మిగతా ప్రాంత ప్రయాణికులు కూడా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని ఈ టూర్ ప్యాకేజీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డిపో ఆఫీస్ సూపరిండెంట్ రంజిత్ డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి గౌడ సంఘం ముఖ్య సభ్యులు వెంకటేశ్వర్లు రవి డిపో ఆఫీస్ స్టాఫ్ సూపర్వైజర్లు మెకానిక్ సిబ్బంది మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దళిత మేధాశక్తి ఆధ్వర్యంలో నిరసన దీక్ష





నల్లబెల్లి, జూలై 21, తరంగాలు: దళిత బహుజనులు తరతరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలకు రాజ్యాధికారమే పరిష్కారం అనీ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లి బస్టాండ్ ఆవరణలో దళిత మేధా శక్తీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్లపవన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ జరిగిన దళిత మేధావుల దీక్షను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు దళిత గిరిజన బీసీలకు ఎన్నో హామీలు ఇస్తూ ఓట్లు పొంది గెలిచిన తర్వాత అణగారిన కులాలను,వర్గాలను మోసం చేయడం అగ్రకుల పార్టీలకు చెందుతుంది. చెవెళ్ళ డిక్లరేషన్ ప్రకారం జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీలకు 18శాతం రిజర్వేషన్ల పెంపు, అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక సహాయం, ప్రభుత్వ ప్రొక్యూర్ మెంట్ మరియు అన్ని కాంట్రాక్టులలో 12శాతం రిజర్వేషన్లు, ప్రైవేటు విద్యా సంస్థల్లో, ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందే ప్రైవేటు కంపెనీలో రిజర్వేషన్ల కల్పన,ఇందిరమ్మ ఇండ్లకు 6 లక్షల రూపాయలు, అసైన్ భూముల పునరుద్ధరణ,సమాన హక్కులు, ప్రజాప్రయోజన భూసేకరణ చట్టం 2013 ప్రకారం భూములు సేకరిస్తే పట్టా భూములతో సమాన పరిహారం, దళితులకు అటవీ హక్కుల చట్టాన్ని వర్తింపు ,అర్హులకు పోడు భూములు పట్టాల పంపిణీ , ఎస్సీలకు మూడు కార్పోరేషన్ లో ఏర్పాటు, టెన్త్ పాసైన ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 10వేలు,ఇంటర్ పాసైతే 15 వేలు, డిగ్రీ పాసై తే 25వేలు,పీజీ పూర్తి చేస్తే లక్ష ,ఎంఫిల్ , పీహెచ్డీ పూర్తి చేస్తే 5 లక్షలు అందిస్తామన్నారు. ప్రతీ మండలంలో ఒక గురుకులం ఉండేలా ఎస్సీ ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్ళ ఏర్పాటు వంటి హామీలను ఇరవై నెలలు కావస్తున్నా అమలు చేయడానికి కార్యాచరణ రూపొందించలేదన్నారు. ఈ హామీల అమలుకు దళితులు చేసే పోరాటాలకు బీసీ హక్కుల సాధన సమితి సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం అన్ని హామీలు కోసం కూడా బీసీలు రాబోయే రోజుల్లో ఉద్యమాలకు సిద్ధం కాక తప్పదనన్నారు. ఎస్సీఎస్టీ బీసీలం జేఏసీగా ఏర్పడి ఉద్యమించాలన్నారు. అడ్డ సతీష్ మాట్లాడుతూ దళితులందరూ తమ హక్కుల కోసం రాజకీయాలకతీతంగా ఉద్యమించాలన్నారు. నల్లబెల్లి నుంచే ఈ ఉద్యమాలు నాంది పలుకాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి వైనాల వీరాస్వామి,మామిండ్ల మోహన్ రెడ్డి, కొన్కటి వీరమల్లు, చెట్టుపెల్లి దామోదర్ పూల మాలలు వేశారు. దళిత మేధా శక్తి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెంబర్తి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్, రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు అడ్డ రాజు, రాష్ట్ర కోశాధికారి సంపత్, సహాయ కార్యదర్శి నత్తి శ్యామ్, రాష్ట్ర నాయకులు కనుకం నవీన్, మాట్ల మహేష్, నత్తి చిరంజీవి, కొయ్యడ కుమారస్వామి, బోట్ల దయాకర్, జిల్లా,డివిజన్ నాయకులు,నల్లబెల్లి మండల అధ్యక్షులు అడ్డ సతీష్, మండల గ్రామ నాయకులు కనుక శ్రీకాంత్, కనకం సునీల్, కనకం తరుణ్, కనుక భరత్, కనకం రాజ దండు ప్రవీణ్, గంగారపు వినయ్, కనకం నవీన్,వక్కల దిలీప్, అడ్డా సుధాకర్, నత్తి ఆకాష్, దూడల రాజేష్, నల్లబెల్లి మేఘ్యం, మేకల రోహిత్, ఇనుగుల లడ్డు, పసుల రవీందర్, సంఘీ సురేష్, సంఘీ నరసయ్య, బరిగేల చుక్క, మిడిదొడ్డి చంద్రు ,బరుపట్ల రామ్ చరణ్తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ రావు కుటిల రాజకీయాలు వర్ధన్నపేటలో చెల్లవు

- కళ్లున్న కబోదుల్లా బీఆర్ఎస్ ప్రకటనలు
- బురద జల్లే ప్రయత్నంలో వాస్తవాలను మరిచి ప్రకటనలు
- అవగాహన లేనిది బీఆర్ఎస్ నేతలు, నాయకులకు
- నియోజకవర్గంలో జరుగుతున్న సాగు క్షేత్రస్థాయిలోకి వేళ్లి చూడండి
- నాలుగు గోడల మధ్య ప్రకటనలతో ఫలితం శూన్యం
- బీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే రండి పంటల సాగు దగ్గరుండి చూపిస్తాం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



వర్ధన్నపేట ప్రతినిధి, జులై 21,తరంగాలు: వర్షాకాలం సమయంలో వర్షాలు కాస్త ఆలస్యంగా కురుస్తున్నప్పటికి రైతులు ఏ మాత్రం ధైర్యం కోల్పోకుండా ప్రజా ప్రభుత్వంపై నమ్మకంతో పంటల సాగులో జాప్యం లేకుండా ముందుకు వెళుతున్న క్రమంలో బీఆర్ఎస్ నాయకులకు ఏం చేయాలో పాలుపోక కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు. గత పాలనలో కేవలం కాళేశ్వరం పేర లక్ష కోట్ల అవినీతికి పాల్పడి రైతులను , రాష్ట్ర ప్రజలను అప్పుల ఊబిలో పడేసి ప్రపంచ చరిత్రలో ఏనాడు లేని విధంగా అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ నేతలు రైతులపై ప్రేమ ఒలకబోయడం కేవలం ఎన్నికల్లో తమపై సానుభూతి కోసమేనని ప్రజలు గుర్తింస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అక్రమాలను సహించలేకనే రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం తెచ్చుకున్న తర్వాత చరిత్రలో ఏనాడు లేని విధంగా పంటలను పండిచిన చరిత్ర మండల , నియోజకవర్గ ప్రజలకు ఉందనే విషయాన్ని బీఆర్ఎస్ నేతలు గుర్తుంకోవాలని సూచించారు. అంత గొప్ప ఇంత గొప్ప అని చేప్పిన కాళేశ్వరం కూలేశ్వరం అయినప్పటికి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంటలకు అవసరమైన నీటిని కాంగ్రెస్ ప్రభుత్వం అందించి చూపించిందని అన్నారు.

అధే విధంగా గడిచిన 20 నెలల కాలంలో దేవాదుల నుండి మండలంలో ఒక్క చెరువు, కుంట నింపలేదని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రకటనలు శుద్ధ అబద్ధమని దీనిపై క్షేత్రస్థాయిలో తాము నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని దమ్ముంటే బీఆర్ఎస్ నేతలు చర్చకు రావాలని సవాల్ విసిరారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు స్థానిక ఎమ్మెల్యే నాగరాజుకు ఉన్న అవగాహన పట్ల వ్యాఖ్యలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. 3 దశాబ్దాలకు పైగా నిత్యం ప్రజలతో కలిసి ఉన్న ఆయనకు ప్రజలకు ఎప్పుడు ఏం కావాలో అవగాహన ఉందని ప్రజలు విశ్వసించే తమ నాయకుడిగా ఎన్నుకున్నారని ఈ విషయాన్ని మరిచిపోయి ప్రజల తీర్పును తప్పుబడుతున్న బీఆర్ఎస్ నేతలకు స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. పక్క నియోజకవర్గం పాలకుర్తిలో ఘోర ఓటమి మూటగట్టుకుని అక్కడ తన ఉనికి కోల్పోయి ఏం చేయాలో దిక్కు తోచక ఎస్సీ నియోజకవర్గంలో కుటిల రాజకీయాలు చేయాలని చూస్తు దళిత ఎమ్మెల్యే పై గల్లీ నేతలతో వ్యాఖ్యలు చేయిస్తున్న దయాకర్ రావు కుటిల రాజకీయాలు ఇక్కడ సాగవని ఎద్దు సత్యనారాయణ హెచ్చరించారు. దయాకర్ రావుకు ఏ మాత్రం దళితులపై గౌరవం ఉన్నా ముందు నియోజకవర్గానికి దళితుడిని నియోజకవర్గ ఇంచార్జీగా భాద్యతలు ఇవ్వాలని ఆన్నారు. దయాకర్ రావు కుటిల రాజకీయాలను బీఆర్ఎస్‌లో దళిత నేతలు గమనించాలని ఆన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో తమ ఉనికి నిరూపించుకోవాలంటే వాస్తవాల దిశగా ప్రకటనలు చేస్తే మంచిదని లేదంటే వారికి రాజకీయంగా శాశ్వత సమాధి కట్టడానికి ప్రజలు ఏ మాత్రం వెనకడుగు వేయరన్న ఈ విషయాన్ని మరింత ప్రజల్లో కి తీసుకెళ్లడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోశాల వెంకన్న గౌడ్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం పాల్గొన్నారు.

# దేవదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లు నింపి నీటిని విడుదల చేయాలి

- వర్ధన్నపేట నియోజకవర్గంలోని దేవాదుల ప్రాజెక్ట్ కెనాల్ ఉన్న అన్ని గ్రామాల చెరువులకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి

వర్ధన్నపేట ప్రతినిధి, జులై 21(తరంగాలు):దేవదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లు నింపి నీటిని విడుదల చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు.

వర్షాకాలం మొదలై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సరైన వర్షాలు లేక వరి నాట్లు వేయక చెరువులు కుంటల్లో నీరు లేక గ్రౌండ్ వాటర్ లేక బోర్లు మరియు బావులు సరి అయిన నీటిలోభ్యత లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే రైతులను పట్టించుకునే ఆలోచన చేయకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతులు సకాలంలో వరి నాట్లు వేసుకునే విధంగా దేవాదుల ప్రాజెక్టు కెనాన్ల ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని అందించాలని డిమాండ్ చేశారు. . క్రికెట్ స్టేడియాలు నిర్మిస్తే దాని ద్వారా కమిషన్లు వస్తాయి కానీ రైతులకు కెనాల ద్వారా నీటిని అందించడం ద్వారా ఎటువంటి కమిషన్లు రావని అందుకనే రైతులను పట్టించుకోకుండా తమ జేబులు నింపుకునే ప్రాజెక్టుల కోసం ఎమ్మెల్యేలు తహ తహ లాడుతున్నారు. తప్ప కెనాల్ ద్వారా నీటిని



అందించడం ద్వారా రైతులు మరియు వ్యవసాయం మీద ఆధారపడ్డ ఎంతోమంది కూలీలు వ్యవసాయ అనుసంధాన రంగాల వారికి ఉపయోగంగా ఉండే వాటి గురించి ఆలోచించకపోవడం చాలా విడ్డూరం అని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కళ్ళు తెరిచి దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని అందించకపోతే రైతుల కోసం టెంట్లు వేసి నిరాహార దీక్షలు చేయాల్సి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మద్యం దోపిడీని రికవరీ చేయాలి

**రెవెన్యూ రికవరీ చట్టం ఉపయోగించాలి: యనమల**



అమరావతి,జూలై21: ఏపీ మద్యం కుంభకోణంలో జగన్ దోచుకున్న రూ.3500 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేయాలని లేదా కొత్త చట్టం తీసుకురావాలని తెలుగుదేశం సీనియర్ నేత,మాజీమంత్రి యనమల రామకృష్ణుడు సూచించారు. హత్య చేసే వ్యక్తి కంటే ఆర్థిక నేరస్థుడు చాలా ప్రమాదకరమని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని గుర్తుచేశారు. 3,500 కోట్ల రూపాయల మద్యం కుంభకోణంలో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే.. ప్రధాన లబ్ధిదారుడు జగనే అని యనమల అన్నారు. ప్రజలను మోసం చేసిన వారిని న్యాయ విచారణతో పాటు ప్రజాకోర్టులోకి తీసుకురావాలని సూచించారు. తద్వారానే ప్రజాస్వామ్య పక్రియలో ఎన్నికల్లో ప్రజలు వారిని శిక్షించగలరని తెలిపారు. కక్షపూరిత కేసని వైకాపా నేతలు చెప్పటం నేరం నుంచి తప్పించుకునేందుకే అని అన్నారు.

తప్పుడు మార్గాన్ని అనుసరించే వాళ్లు.. శిక్ష నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. జగన్ నేతృత్వంలో చాలా మంది ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మింగేసి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఈక్రమంలో ప్రజలను మోసం చేసి మద్యం కుంభకోణంలో జగన్ దోచుకున్న రూ.3500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేయాలని యనమల రామకృష్ణుడు కూటమి ప్రభుత్వానికి సూచించారు.

## గడికోట బాలిక హత్యకేసును ఛేదించిన పోలీసులు

**ప్రేమకారణంగా సోదరులే హత్యకు పాల్పడినట్లు గుర్తింపు**

కడప,జూలై21 జిల్లాలోని గండికోటలో మైనర్ బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారు. హత్య జరిగి వారం రోజులు అవుతోంది. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టి కేసును కొలిక్కి తెచ్చారు. బాలిక హత్య కేసులో సంచలన విషయాలు వెలుగుచూశాయి. బాలిక సోదరులే హంతుకులని నిర్ధారించారు. ప్రేమ వ్యవహారం.. కుటుంబ పరవువుతీస్తోందనే బాలికను ఆమె అన్నలు హతమార్చినట్లు- తెలిపారు. బాలిక, బాలిక లవర్ లోకేష్ వేర్వేరు కులాలు కావడం.. ఆస్థిపాస్తుల్లోనూ తమతో సరితూగరనే భావనలో బాలిక బంధువులు ఉండడం.. ఇవే హత్యకు కారణంగా భావిస్తున్నారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా నిందితులను గుర్తించారు పోలీసులు.. ఇన్‌స్టాగ్రాం చాటింగ్ లోనూ హత్య వ్యవహారాన్ని గుర్తించారు. మరిన్ని సాంకేతిక ఆధారాలకోసం దర్యాప్తు కొనసాగుతున్నట్లు- తెలిపారు. వారం రోజుల కిందట గండికోటలో మైనర్ బాలిక వైష్ణవి శవంగా కనిపించిన విషయం తెలిసిందే. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ముందు ప్రియుడిని అనుమానించి విచారించారు. తర్వాత ప్రియుడి పాత్ర లేదని గుర్తించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేయగా అసలు నిందితులు దొరికిపోయారు.

## పీఎమ్ఎస్‌హెచ్ఆర్ఐ పథకం 953 పాఠశాలల ఎంపిక

- జాబితాలో ఎన్టీఆర్ జిల్లాలో 29 పాఠశాలలు
- విజయవాడ ఎంపి కేశినేని చిన్ని ప్రశ్నకు మంత్రి జయంత్ సమాధానం

న్యూఢిల్లీ,జూలై21):ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పీఎమ్ఎస్‌హెచ్ఆర్ఐ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని పాఠశాలలు చేర్చే అవకాశముందని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 953 పాఠశాలలను ఎంపిక చేసినట్లు- వివరించారు. ఆ జాబితాలో ఎన్టీఆర్ జిల్లాలో 29 పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. అందుకోసం రూ. 1620.6 లక్షలు వినియోగిస్తామన్నారు. ఛాలెంజింగ్ మెథడ్‌లో భాగంగా ఏడు దశల్లో 935 పాఠశాలలు ఎంపిక చేసినట్లు- కేంద్ర మంత్రి జయంత్ చౌదరి చెప్పారు. రాష్ట్రంలో పీఎమ్ఎస్ఆర్ఐ పథకం కింద జిల్లాల వారీగా అభివృద్ధి కోసం ఎంపిక చేసిన పాఠశాలల సంఖ్య, నిర్మించాల్సిన సదుపాయాలు, నిధుల కేటాయింపుతోపాటు- ఈ పథకంలో మరిన్ని పాఠశాలలు చేర్చే అవకాశం ఉందా? అనే అంశాలు తెలియజేయాలంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి రాత పూర్వకంగా సమాధానమిచ్చారు. ఈ పాఠశాలలు.. విద్యార్థులకు కేవలం పాఠాలు బోధించడం మాత్రమే కాకుండా సమగ్ర వ్యక్తిత్వ అభివృద్ధితో పాటు- నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తాయని స్పష్టం చేశారు. ఈ పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూములు, సైన్స్ ల్యాబ్స్, డిజిటల్ లైబ్రరీలు, ఎల్.ఈ.డి లైటింగ్, ఔషధ తోటలు, గ్రీన్ కంపోస్టింగ్ యూనిట్లు- ఏర్పాటు- చేయడం ద్వారా విద్యార్థులకు ఆధునిక విద్యను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు- వివరించారు. పారదర్శక పోటీ- పద్ధతిలో ఈ పాఠశాలల ఎంపిక జరిగినట్లు- తెలిపారు. ఈ పాఠశాలలకు అవసరమైన సదుపాయాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సమర్పిస్తుందని.. ఆ ప్రతిపాదనలను ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు ఆమోదిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద అత్యధికంగా కర్నూలు జిల్లాలో 54 పాఠశాలలు, విశాఖపట్నంలో కేవలం 6 పాఠశాలలు మాత్రమే ఎంపి-కై-నట్లు- ఆయన గణాంకాలతో సహా సోదాహరణగా వివరించారు. ఇక ఎన్టీఆర్ జిల్లాలో ఈ పథకం కింద 29 పాఠశాలలు ఎంపిక కాగా.. ఈ పాఠశాలల కోసం రూ.3,404.1 లక్షలు నిధుల కేటాయించామని చెప్పారు.

# సిట్ విచారణకు మాజీమంత్రి నారాయణస్వామి గైర్హాజరు

**అనారోగ్యంతో రాలేక పోతున్నట్లు సమాచారం**

విజయవాడ,జూలై21 లిక్కర్ కేసులో సిట్ విచారణకు రాలేనని అధికారులకు మాజీ మంత్రి నారాయ ణస్వామి సమాచారమిచ్చారు. అనారోగ్యం, వ్యక్తిగత కారణాలతో రాలేకపోతు న్నట్లు- ఆయన తెలిపారు. మూడు రోజుల క్రితమే ఆయనకు మద్యం కేసులో విచారణకు రావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈక్రమంలో సోమవారం ఉదయం 10 గంటలకు నారాయణస్వామి విజయవాడలోని కార్యాలయానికి రావాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎక్సైజ్ మంత్రి కె. నారాయణ స్వామికి మూడు రోజుల క్రితం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ నోటీసులు జారీ చేసింది. సోమవారంఉదయం 10 గంటలకు సిట్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే, అనారోగ్యం, వ్యక్తిగత కారణాల వల్ల విచారణకు రాలేకపోతున్నానని మాజీ మంత్రి నారాయణ స్వామి సిట్ అధికారులకు సమాచారం అందజేశారు. వాస్తవానికి సోమవారం మాజీ మంత్రి నారాయణస్వామి సిట్ కార్యాలయానికి హాజరు కావాల్సి ఉంది. కానీ, అనూహ్యంగా ఆయన విచారణకు రానని సిట్ అధికారులకు సమాచారమిచ్చారు. మంత్రిగా తన ప్రమేయం లేకుండానే నూతన మద్యం పాలసీని రూపొందించినట్లు- సిట్ అధికారులు భావిస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన పాత్ర ఏమీ లేదని దర్యాప్తులో తేలడమే కారణం. అందుకే మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా స్టేట్ మెంట్ ఇవ్వాలని మాజీ మంత్రి కె.నారాయణ స్వామికి సిట్ నోటీ-సులు జారీ చేసింది. లిక్కర్ స్కాం కేసు దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ భారీ కుంభకోణంలో 49 మందిని నిందితులుగా చేర్చారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి(ఎ1) ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. తాజాగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి (ఎ4)ని అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ కేసులో పలువురు కీలక నిందితులపై విచారణ కొనసాగుతోంది. నూతన మద్యం పాలసీ పేరుతో గత జగన్ ప్రభుత్వం సుమారు రూ.3500 కోట్ల వరకూ కొల్లగొట్టినట్లు సిట్ అంచనా వేస్తోంది. ప్రతి నెలా రాజ్ కసిరెడ్డి రూ.50-60 కోట్ల వరకూ వసూలు ఎంపీ మిథున్ రెడ్డి, నాటి వైకాపా నేత



విజయసాయిరెడ్డి (ఎ5), జగన్ సతీమణి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ ఆర్థిక వ్యవహారాలు చూసే గోవిందప్ప బాలాజీకి (ఎ33) అందజేసేవాడని వెల్లడించింది. మొత్తంగా ఈ కేసులో జగన్ మోహన్‌రెడ్డి అంతిమ లబ్దిదారుగా ఉన్నాడని సిట్ ఆదివారం విడుదల చేసిన 305 పేజీల ప్రాథమిక అభియోగపత్రంలో పేర్కొంది. త్వరలోనే సిట్ ఈ కేసుకు సంబంధించిన బ్యాంకు లావాదేవీలు, స్టేట్‌మెంట్లు-, ఫోరెన్సిక్ రిపోర్ట్‌లు కోర్టుకు సమర్పించేందుకు సన్నాహాలు చేస్తోంది.

## ఎపిలో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు

**హెచ్చరించిన వాతావరణ శాఖ- వర్షాలతో రైతుల్లో చిగురించిన ఆశలు**



విశాఖపట్నం,జూలై21 ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రాబోయే నాలుగు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతోపాటు ద్రోణి ప్రభావం కొనసాగుతోందని, దీని వల్ల భారీ వానలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం వరకూ ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి నైరుతి దిశగా ప్రయాణిస్తోందని వెల్లడించారు. కర్ణాటక నుంచి దక్షిణ ఆంధప్రదేశ్ వరకూ ద్రోణి ప్రభావం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఏపీలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావణ శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే కాకినాడ, ఈస్ట్ గోదావరి, కోనసీమ, వెస్ట్ గోదావరి, ఏలూరు, కృష్ణా, అల్లూరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోనూ వానలు పడతాయని చెప్పారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చిరించారు. ఇదిలావుంటే రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ పంటలు ఊపిరి పోసుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు వచ్చాక.. జూన్‌లో తొలకరి వర్షాలకు చాలా మంది రైతులు విత్తనాలు నాటారు. ఇప్పటి వరకు 10లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగులోకి వచ్చాయి. కానీ మొన్నటి దాకా రుతుపవనాలు మందగించడంతో మెట్ట పంటలకు నీటి తడులు అందక పైర్లు ఎండుముఖం పట్టి రైతులు సతమతమవుతున్నారు. ఈ తరుణంలో ఉపరితల ద్రోణి, ఆవర్తనాల ప్రభావంతో రుతుపవనాల్లో కదలిక వచ్చి.. గత నాలుగైదు రోజులుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు పడుతున్నాయి. దీంతో పైర్లన్నీ జీవం పోసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా పత్తి, వేరుశనగ, కంది, మినుము, పెసర, చిరుధాన్యాల పంటలకు ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు చెప్తున్నారు. చాలా రోజుల తర్వాత వర్షాలు పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో సాగు చేయాల్సిన మిగిలిన విస్తీర్ణంలో పంటలు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసి, రాష్ట్రంలోని జలాశయాలకు నీరు చేరడంతో కృష్ణా, గోదావరి డెల్టాలోని ఆయకట్టుకు ఇరిగేషన్‌శాఖ కాలువల ద్వారా నీరు విడుదల చేసింది. దీంతో వరి సాగు ముమ్మరంగా జరుగుతోంది.

## అజ్ఞాతంలోకి మాజీమంత్రి పేర్నినాని

**పోలీసుల ముమ్మర గాలింపు**

అమరావతి,జూలై21:హైకోర్టులోనూ ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించినా చుక్కెదురు కావడంతో పేర్ని నాని ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన కోసం గాలిస్తున్న ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. రప్పా.. రప్పా.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పేర్ని నానిపై కృష్ణా జిల్లా పామర్రు పీఎస్ లో టీ-డీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పోలీస్టేషన్లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 8న పామర్రులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని రప్పా రప్పా అంటూ కొట్టిన డైలాగులు ఇంకా ఆయనను వెంటాడుతూనే ఉన్నాయి. ఓ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రప్పా రప్పా అని చెప్పడం కాదు.. రాత్రికి రాత్రి చేసేయాలంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. పామర్రు కేసును కొట్టివేయాలంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, హైకోర్టు పేర్ని నాని విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేసింది. అరెస్టు నుంచి ముందస్తు రక్షణ దక్కలేదని ఖంగుతిన్న పేర్ని నాని సైలెంట్‌గా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఈనెల 22న హైకోర్టు విచారణ తరువాత పేర్ని నాని వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## డా.అనితా రెడ్డికి ఇంటర్నేషనల్ నెల్సన్ మండేలా పీస్ అవార్డు- 2025



వరంగల్ ప్రతినిధి, జులై 21,తరంగాలు :అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మరియు వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి కి ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ వారి నుండి ఇంటర్నేషనల్ నెల్సన్ మండేలా పీస్ అవార్డు-2025 సర్టిఫికేట్ లభించింది.ప్రపంచ శాంతి కోసం మరియు దేశభక్తి పెంపొందించే ఎన్నో రకాలగా కార్యక్రమాలు చేయడం, ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఉంటే కలిగే లాభాల పట్ల అవగాహన సదస్సులు నిర్వహించడం అదేవిధంగా తన స్వంత పిల్లలకే కాక గత 30 సంవత్సరాలుగా అనాధ పిల్లలకు, మానసిక శారీరక దివ్యాంగులకు

అమ్మ ప్రేమ ని అందిస్తు వారిని స్వంత కర్చులతో చదివిస్తూ కావలసిన బాగోగులు చూస్తూ..కొందరు అనాధ పిల్లలకు పెళ్ళి సైతం చేయడం ,వృద్దులను ఆదరిస్తుండడంతో వారి అత్యుత్తమ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసామని మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి తెలియ చేసారు.డాక్టర్ అనితా రెడ్డి ఎందరికో స్ఫూర్తి గా నిలుస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు లభించినందుకు సంతోషంగా ఉందని అలాగే మరింత బాధ్యత పెంచిందని అన్నారు.



# సొంతగడ్డపై అదరగొట్టిన బంగ్లాదేశ్

7 వికెట్ల తేడాతో పాకిస్థాన్?ను మట్టికరిపించిన బంగ్లాదేశ్ సొంతగడ్డపై బంగ్లాదేశ్ అదరగొట్టింది. ఇటీవల శ్రీలంకతో టీ20 సిరీస్ నెగ్గిన బంగ్లా తాజాగా పాకిస్థాన్?తో సిరీస్?ను? కూడా ఘనంగా ఆరంభించింది. మూడు టీ20ల సిరీస్?లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్?లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్?ను మట్టికరిపించింది. దీంతో బంగ్లాదేశ్ సిరీస్?లో లీడ్?లోకి దుసుకెళ్లగా, పాకిస్థాన్ ఖాతాలో అత్యంత చెత్త రికార్డు చేరింది. ఈ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 19.3 ఓవర్లలో 109 పరుగులకే ఆలౌటైంది. బంగ్లా బౌలర్ల దెబ్బకు పాక్ బ్యాటర్లు విలవిల్లాడారు. ఓపెనర్ ఫకర్ జమాన్ (44 పరుగులు) టాప్ స్కోరర్.

ఈ మ్యాచ్?లో పాకిస్థాన్?లో ముగ్గురు బ్యాటర్లే రెండంకెల స్కోర్ సాధించారు. మిగతా ప్లేయర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ఈ క్రమంలోనే పాక్ చెత్త రికార్డు నమోదు చేసింది. టీ20 చరిత్రలో తొలిసారి బంగ్లాదేశ్ చేతిలో ఆలౌట్ అయ్యింది. గతంలో పాకిస్థాన్- బంగ్లాదేశ్ ఈ మ్యాచ్ కాకుండా 22సార్లు టీ20 ఫార్మాట్?లో తలపడ్డాయి. ఇందులో అత్యధికంగా పాక్ 19సార్లు నెగ్గగా, బంగ్లాదేశ్ 3 మ్యాచ్?ల్లో విజయం సాధించింది. కానీ గతంలో పాక్?ను బంగ్లాదేశ్ ఎప్పుడు కూడా ఆలౌట్ చేయలేదు. పాక్ జట్టులోని పదికి పది వికెట్లు నేలకూల్చడం బంగ్లాదేశ్?కు ఇదే తొలిసారి కావడం విశేషం. మ్యాచ్ విషయానికొస్తే, ఛేదనలో బంగ్లాకు కూడా పాక్ గట్టి షాక్ ఇచ్చింది. 7 పరుగులకే రెండు కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్?పై ఆసక్తి పెంచింది. బౌలర్ సల్మాన్ మిర్జా తంజీద్ హసన్ తమిమ్ (1), లిట్టన్ దాస్ (1)ను పెవిలియన్ పంపి పాక్?కు బ్రేక్ ఇచ్చాడు. కానీ, పర్వేజ్ హొసన్ (56 పరుగులు), తౌహిత్ హ్రిదయ్ (36) బంగ్లాను ఆదుకున్నారు. ఈ ఇద్దరూ మూడో వికెట్?కు 73 పరుగులు జోడించి మ్యాచ్?ను తమవైపునుకు తిప్పుకున్నారు. 12.3 ఓవర్ వద్ద హ్రిదయ్ ఔటైనా, జెకర్ అలీ (15)తో కలిసి పర్వేజ్ మ్యాచ్ పూర్తి చేశాడు.

110 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 15.3 ఓవర్లలోనే అందుకుంది. హాఫ్ సెంచరీతో అదరగొట్టి, నాటౌట్?గా నిలిచిన పర్వేజ్ హొసన్?కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తాజా విజయంతో మూడు మ్యాచ్?ల సిరీస్?లో బంగ్లా 1-0తో లీడ్?లోకి దూసుకెళ్లింది. ఇరుజట్లు మధ్య రెండో టీ20 మ్యాచ్ మంగళవారం (జూలై 22)ఢాకా వేదికగా జరగనుంది.



# టీమిండియాకు గాయాల బెడద

ఇంగ్లాండ్ పర్యటనలో టీమిండియా ప్లేయర్లు గాయాల బెడద వెంటాడుతోంది. ఐప్పటికే టెస్ట్ సిరీస్‌లో 2-1 తేడాతో వెనుకబడిన భారత్‌కు స్టార్ ప్లేయర్ల గాయాలపాలు కావడం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. టెస్ట్‌ల్లో అరంగేట్రం కోసం చూస్తున్న అర్ష్‌దీప్ సింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో బౌలింగ్ చేస్తుండగా.. చేతికి గాయమైనట్లు తెలుస్తోంది. స్టార్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి కూడా గాయపడినట్లు సమాచారం. ఆదివారం జిమ్‌లో కసరత్తులు చేస్తున్న సమయంలో లిగమెంట్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. దీంతో అర్ధరాంతరంగా భారత్‌కు వస్తున్నట్లు చెబుతున్నారు. ఈ సిరీస్‌లో రెండు టెస్టులు ఆడిన నితీశ్ కుమార్ రెడ్డి.. బౌలింగ్‌లో మూడు వికెట్లు తీయగా, బ్యాటింగ్‌లో 45 పరుగులు చేశాడు. ముఖ్యంగా మూడో టెస్ట్‌లో మంచి ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. బౌలింగ్‌లో కీలక వికెట్లు తీయడంతోపాటు బ్యాటింగ్‌లో పర్వాలేదనిపించాడు. ఈ నేపథ్యంలోనే అన్షుల్ కాంబోజ్‌కు బీసీసీఐ పిలుపునిచ్చింది. మరోవైపు రెండో టెస్ట్‌లో అదరగొట్టిన ఆకాశ్‌దీప్ సైతం గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో నాలుగో టెస్ట్‌లో అతడు ఆడేది అనుమానంగా మారింది. ఈ ముగ్గురి ప్లేయర్ల గాయాల గురించి బీసీసీఐ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. పనిభారం కారణంగా జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌కు విశ్రాంతినివ్వాలని డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో కీలక ఆటగాళ్ల గాయాలు తలనొప్పిగా మారాయి. ఇప్పటికే మూడో టెస్ట్‌లో గాయపడిన రిషభ్‌పంత్ ఇంకా పూర్తి కోలులేదని సమాచారం.

నాలుగో టెస్ట్‌లో స్పెషలిస్ట్ బ్యాటర్‌గా దిగుతాడని చెబుతున్నారు. కరుణ్ నాయర్ వరుసగా మూడు టెస్ట్‌ల్లో విఫలం కావడంతో సాయిసుదర్శన్ లేదా అభిమాన్యు ఈశ్వరన్‌ను తుది జట్టులో తీసుకోవాలని మాజీలు సూచిస్తున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకపోవడంతో ఈ సిరీస్ ప్రారంభానికి ముందు ఇంగ్లాండ్ ముందు భారత్ కనీసం నిలుస్తుందా..? అని అందరూ అనుమానం వ్యక్తం చేశారు. అయితే ఈ అనుమానాలన్ని పటాపంచల్ చేస్తూ తొలి టెస్ట్‌లోనే టీమిండియా అదరగొట్టింది. గెలుపు అవకాశాలను సృష్టించుకుని.. నాలుగు రోజులు ఆధిపత్యం చెలాయించి చివరి రోజు అనూహ్యంగా ఓటమిపాలైంది.

# ఫిడే మహిళల వరల్డ్ కప్

సెమీఫైనల్లోకి కోనేరు హంపి

భారత చెస్ ప్లేయర్, ఇంటర్నేషన్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్ చేరిన తొలి భారత క్రీడాకారిణిగా నిలిచారు. క్వార్టర్ ఫైనల్లో 1.5-0.5 పాయింట్ల తేడాతో చైనా ప్లేయర్ యుక్సిన్ సాంగ్ పై తెలుగు తేజం కోనేరు హంపి విజయం సాధించి ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి దూసెకెళ్లారు. శనివారం జరిగిన తొలి గేమ్ లో గెలిచిన కోనేరు హంపి, నిన్న జరిగిన రెండో గేమ్ డ్రా చేసుకున్నారు. సెమీఫైనల్లో కోనేరు హంపి చైనా ప్లేయర్, టాప్ సీడ్ లీ టింజీతో తలపడతారు. మరోవైపు మరో క్వార్టర్ ఫైనల్లో 2-0తో జార్జియాకు చెందిన ననా జాగ్నిజెపై లీ టింజీ విజయం సాధించింది. గత ఏడాది ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా హంపి నిలిచారు. ఫిడే మహిళల వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి భారతీయురాలిగా నిలిచిన కోనేరు హంపిపై ప్రశంసల వర్షం కురుస్తోంది.





# రిషబ్ పంత్ అంటే ఇంగ్లండ్

ఇండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య సిరీస్‌లో నాలుగో మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉంటుందనేది పెద్ద ప్రశ్నగా మారింది. గత మ్యాచ్‌లో వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ వేలికి గాయం కావడంతో అతను వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్‌లో రిషబ్ పంత్ ఆటపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది. అయితే టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. ఇంగ్లండ్ జట్టు ఈ ముగ్గురితో కాదు.. మరో భారత ఆటగాడికి భయపడుతుందని అన్నారు. స్టార్ స్పోర్ట్స్‌తో సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. "పరిస్థితి ఎలా ఉన్నా రిషబ్ పంత్ తన శైలితో ఆడతాడు. అతనికి ఆ స్వేచ్ఛ ఇవ్వాలి. ఐదో స్థానంలో రిషబ్ పంత్ ప్రస్తుతం అతిపెద్ద ఆటగాడు. ప్రస్తుతం రిషబ్ పంత్ ఇంగ్లండ్ జట్టుకు కూడా భయం కలిగించే ఆటగాడు. మరోవైపు బ్యాటర్లు మంచి ప్రదర్శన చేయాలి. యశస్వి జైస్వాల్ తన ఫామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి. గత మ్యాచ్‌లో ఎలా ఔటయ్యాడో ఆలోచించాలి?" అని సంజయ్ మంజ్రేకర్ అన్నారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. "శుభ్‌మన్ గిల్ పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. లార్డ్స్‌లో గిల్ విఫలమైనప్పటికీ టీమిండియా బ్యాటింగ్ బాగానే ఉంది. టీమిండియా బ్యాటింగ్ పూర్తిగా శుభ్‌మన్ గిల్‌పై ఆధారపడకపోవడం మంచి విషయం." అని ఆయన అన్నారు. ఈ టెస్ట్ సిరీస్‌లో రిషబ్ పంత్ మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో రిషబ్ పంత్ బ్యాట్ నుంచి 425 పరుగులు వచ్చాయి. లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ రిషబ్ పంత్ 74 పరుగులు చేశాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ త్వరగా ఔటయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ కీపింగ్ చేస్తున్నప్పుడు రిషబ్ పంత్ వేలికి గాయం అయింది. రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ వికెట్ కీలకమని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా పేర్కొన్నాడు. రిషబ్ పంత్‌కు మ్యాచ్ గమనాన్ని ఎప్పుడైనా మార్చగల సామర్థ్యం ఉంది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో రిషబ్ పంత్ బ్యాట్ నుంచి అద్భుతమైన సెంచరీ వచ్చింది. ఈ కీలక మ్యాచ్‌కు ముందు రిషబ్ పంత్ పూర్తిగా ఫిట్‌గా ఉండాలని టీమిండియా, అభిమానులు కోరుకుంటున్నారు. ఈ కీలక మ్యాచ్‌లో రిషబ్ పంత్ ఆడటం చాలా అవసరం, ఎందుకంటే నాలుగో టెస్ట్ మ్యాచ్‌ను గెలిచి టీమిండియా సిరీస్‌ను 2-2తో సమం చేయాలని చూస్తోంది.

# అఫ్రిది తన వంకర బుద్ధిని బయటపెట్టాడు



ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ రెండవ సీజన్ జూలై 18న ప్రారంభమైంది. ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ సిరీస్‌లో భారత్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జూలై 20న జరగాల్సింది. కానీ ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని దృష్టిలో ఉంచుకుని భారత ఆటగాళ్ళు ఈ మ్యాచ్ ఆడటానికి నిరాకరించారు. అంతేకాదు ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని డిసైడ్ అయ్యారు. దీంతో యాజమాన్యం భారత జట్టు ముందు తలవంచాల్సి వచ్చింది. చివరికి మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. ఈ మ్యాచ్ రద్దుకు ప్రధాన కారణాల్లో ఒకటి పాకిస్తాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది. కొంతకాలం క్రితం అఫ్రిది సోషల్ మీడియాలో భారత్ పై విషం కక్కాడు. ఈ ఛాంపియన్ జట్టులో ఆఫ్రిది కూడా ఉన్నారు. అయితే ఈ మ్యాచ్ రద్దైన తర్వాత మరోసారి స్పందించారు ఆఫ్రిది. భారత్, పాకిస్తాన్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ గురించి షాహిద్ విషం కక్కాడు. ఈ మ్యాచ్ రద్దుతో భారత జట్టులోని చాలా మంది ఆటగాళ్లు కూడా నిరాశ చెందారని, జట్టులోని ఒక ఆటగాడి కారణంగా వారు ఈ నిర్ణయం తీసుకున్నారంటూ ఆరోపణలు చేశారు. విలేకరుల సమావేశంలో భారత జట్టు కూడా ఈ మ్యాచ్ ఆడలేకపోవడం పట్ల నిరాశ చెందిందని.. దీనికి భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కారణమంటూ ఆఫ్రిది వ్యాఖ్యలు చేశారు. ఈ లీగ్‌లో పాకిస్థాన్‌తో జరిగే

# వీరమల్లు మూవీ కోసం చాలా కష్టపడ్డాం



**మూవీని ప్రమోట్చేయడంనాకు తెలియదు**
**ఎఫ్‌డిసి చైర్మన్‌గా ఎఎం రత్నం పేరు సిఫారసు**

మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ వెల్లడి పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' మూవీ జులై 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈసందర్భంగా టీమ్ స్పెషల్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పోడియం లేకుండా మాట్లాడటం కష్టంగా ఉందని నవ్వుతూ పవన్ తన స్పీచ్‌ను ప్రారంభించారు. నా జీవితంలో సినిమాపరంగా మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి. సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. దీనికోసం ఇంత కష్టపడ్డాం అని చెప్పడం నాకు మొహమాటంగా ఉంటుంది. నేను ఇండస్ట్రీక్రి వచ్చిన కొత్తలో నా ఫొటోలు కూడా పేపర్లో వేయలేదు. దీంతో పబ్లిసిటీ లేకుండానే నా సినిమాలు రిలీజ్ అయ్యాయి. సినిమా గురించి నాకు ఏం మాట్లాడాలో తెలియదు. . సినిమాను తెరకెక్కించాలంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. మన చిత్ర పరిశ్రమని పాన్‌ఇండియా స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి రత్నం. ఈ సినిమా చాలా ఒడుదొడుకులు ఎదుర్కొంది. నేను పాలిటిక్స్‌కు వెళ్లిపోయిన తర్వాత సినిమాకు -టైం ఇవ్వలేకపోయాను. అయినప్పటికీ నా బెస్ట్ ఇచ్చాను. గతంలో నేను నేర్చుకున్న మార్షల్‌ఆర్ట్స్ ఈ సినిమాకు ఎంతో పనికి వచ్చిందని పవన్ వివరించారు. ఈ సినిమాకు క్లైమాక్స్ ఆయువుపట్టు-. కోహినూర్ వజ్రం చుట్టూ కథ తిరుగుతుంది. క్రిష్ చాలా మంచి కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. ఆయనకు మా టీమ్ అందరి తరఫున కృతజ్ఞతలు. ఒక్కోసారి ఇండస్ట్రీ చాలా కఠినంగా ఉంటుంది.

# పెద్ది మూవీ కోసం రామ్ చరణ్ కసరత్తులు



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది' సినిమా కోసం అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఇందులో చరణ్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం తాను వర్క్‌వుట్స్ చేస్తున్నట్లు- తెలుపుతూ రామ్ చరణ్ ఓ ఫొటో షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది.
జిమ్‌లో వర్క్‌వుట్స్ చేస్తోన్న ఫొటోను షేర్ చేసిన ఆయన ..'పెద్ది కోసం మారుతున్నాను ఇలా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం' అనే క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన న్యూలుక్ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ 'పెద్ది' గ్లింప్స్‌లోని కొన్ని సన్నివేశాలతోనే పాన్ ఇండియా స్థాయిలో సినిమాపై ప్రత్యేకమైన ఉత్సుకతని రేకెత్తించింది చిత్రబృందం. అందుకు దీటు-గానే బుచ్చిబాబు సినిమాని రూపొందిస్తున్నారు. తాజాగా చెర్రీ లుక్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి.

# కోహినూర్ వజ్రం చుట్టూ తిరిగే కథ




నటుడు పవన్ కళ్యాణ్ వెల్లడి
పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు- సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషించారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. తాజాగా చిత్రం బృందం ఘనంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించింది.
ఈ సందర్భంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ' సినిమా గురించి క్లుప్తంగా చెప్పాలంటే 'కృష్ణా నది తీరంలో కొల్లూరులో దొరికిన కోహినూర్ వజ్రం హైదరాబాద్ సుల్తాన్ల దగ్గరకు ఎలా వచ్చింది? ఆ తర్వాత ప్రయాణం ఎలా జరిగింది? ఈ నేపథ్యంలో జరిగే కథ ఇది. దీనికి పునాది వేసింది క్రిష్ జాగర్లమూడి. ఒక మంచి కాన్సెప్ట్ తో వచ్చారు. ఆయన, రత్నం వచ్చి ఈ కథ చెప్పినప్పుడు నచ్చి వెంటనే ఓకే చేశాను. అయితే కరోనా అనేది సినిమాపై తీవ్ర ప్రభావం చూపించింది. నేను ఎ.ఎం. రత్నంని దగ్గరనుండి చూశాను. ఒకప్పుడు ఆయన వెంట నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, హీరోలు, దర్శకులు తిరిగేవారు. ఖుషి సినిమా సమయంలో మాకు ఒక నెల ముందే ప్రీ ప్రొడక్షన్ అయిపోయింది. మాకు అంత సౌకర్యాన్ని ఇచ్చారు. అలాంటి వ్యక్తి నలిగిపోతుంటే నాకు బాధేసింది. ఇది డబ్బు గురించో, విజయం గురించో కాదు మన వాళ్ళ కోసం, సినీ పరిశ్రమ కోసం నమ్మి నిలబడటం. కొన్ని కారణాల వల్ల క్రిష్ గారు ఈ సినిమా పూర్తి చేయలేకపోయినప్పటికీ ఒక మంచి కాన్సెప్ట్ తో ఈ సినిమాకి పునాది వేసిన ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు' అని అన్నారు.







# మండుటెండల్లో 53 రోజులు క్లైమాక్స్ షూటింగ్

మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏఎం రత్నం నిర్మాణంలో తెరకెక్కిన పీరియాడికల్ యాక్షన్ మూవీ 'హరిహర వీరమల్లు' చిత్రం జులై 24న విడుదల కానున్నది. ఐదేళ్లుగా షూటింగ్ జరుపుకుంది. ఇక సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో హీరోయిన్ నిధి అగర్వాల్ , నిర్మాత ఏఎం రత్నం వరుస ప్రమోషన్లు చేసారు. అయితే తనకెంతో ఇష్టమైన నిర్మాత ఏఎం రత్నం కోసం పవన్ కళ్యాణ్ తన పాత పంథాని పక్కన పెట్టుకుని చాన్నాళ్ల తర్వాత

మీడియా ముందుకు రావడం విశేషం. ప్రెస్‌మీట్‌లో తన మనసులోని భావాలను పంచుకున్నారు. హరిహర వీరమల్లు సినిమాకు సంబంధించిన అనేక అంశాలను ప్రస్తావించిన ఆయన, ఈ ప్రాజెక్ట్ పట్ల తన కమిట్‌మెంట్, ఇండస్ట్రీపై తన ప్రేమను మరోసారి చాటారు. సినిమా బతకాలి' అన్న ఒక్క ఉద్దేశంతోనే ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు- చేశానని పవన్ స్పష్టం చేశారు.

# కోట మృతి సినీరంగానికి తీరని లోటు



కుటుంబ సభ్యులను పరామర్శించిన మోహన్ బాబు
ఇటీవల కోట శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మరణవార్త విని తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురయ్యానని నటు-డు మంచు మోహన్‌బాబు తెలిపారు. తన బ్యానర్‌లో వచ్చిన చాలా సినిమాల్లో కోటతో కలిసి నటించానన్నారు. ఆయన విలన్‌గా, కామెడియన్‌గా ఏ డైలాగ్ అయినా అవలీలగా చెప్పే గొప్ప నటు-డు కోట అని మంచు మోహన్‌బాబు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. అప్పటి, ఇప్పటి హీరోలతో కలిసి పని చేసిన కోట శ్రీనివాసరావు మరణం సినీ పరిశ్రమని విషాదంలో ముంచెత్తింది.ఇక కోట మృతి చెందిన సమయంలో చాలా మంది ప్రముఖులు ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అయితే ఆ రోజు మోహన్ బాబు రాలేదు. ఈ సందర్భంగా సోమవారం కోట కుటుంబాన్ని పరామర్శించారు మంచు మోహన్ బాబు. ఈ సందర్భంగా ఆయన కోటతో తన సన్నిహిత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అలాగే తెలుగు సినీ పరిశ్రమకు తీరనిలోటు- అని మోహన్ బాబు ఎమోషనల్‌గా మాట్లాడారు.

# లక్కీ భాస్కర్ అనుకున్న విజయం సాధించలేదు

విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటించిన 'కింగ్‌డమ్' సినిమా జూలై 31న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ప్రస్తుతం ప్రమోషన్లలో బిజీగా ఉన్న నిర్మాత నాగవంశీ, తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన గత చిత్రాల ఫ్లాప్‌ల గురించి ఓపెన్ అయ్యారు. నాగ వంశీ మాట్లాడుతూ.. ' 'లక్కీ భాస్కర్' సినిమాకు నేను ఊహించినంత వసూళ్లు రాలేదు. అలాగే 'గుంటూరు కారం'పై వచ్చిన ట్రోలింగ్ నాకు ఇంకా అర్థం కావడం లేదు. కానీ నేను తెలిసి చేసిన తప్పు 'రణరంగం'. శర్వానంద్ లవర్ బాయ్ ఇమేజ్ ఉన్న సమయంలో వయసున్న పాత్ర చేయించడం అంత మంచిదేం కాదు అని బాబాయ్ గారు హెచ్చరించారు. అయినా మేము కొత్తగా ప్రయత్నించాలనుకున్నాం. అది వర్కౌట్ కాలేదు. కానీ అది పూర్తిగా ఫెయిల్ అయింది. బహుశా ఆ పాత్రను రవితేజ వంటి వాళ్లు చేసిన, హిట్ అయ్యేదేమో. అలాగే 'ఆదికేశవ' సినిమా విషయంలో కూడా పెద్ద తప్పు చేశా. రిపేర్ చేయాలని ప్రయత్నించిన కుదర్లేదు. ఈ రెండు సినిమాలు నా కెరీర్‌లో చాలా ఖరీదైన తప్పులుగా మిగిలిపోయాయి' అని ఆయన గుర్తు చేసుకున్నారు. తద్వారా భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకోవాలన్న ప్రయత్నం చేస్తున్న ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి.